**STATE COUNCIL OF EDUCATIONAL RESEARCH AND TRAINING**
**TELANGANA, HYDERABAD**
**ACADEMIC YEAR 2020-21**

Name-

**LEVEL -2**

Class : 4వ తరగతి Medium : తెలుగు Subject : గణితం

Unit : 1 Topic / Concept : వివిధ వస్తువులు - వేర్వేరు ఆకారాలు Worksheet No. : 3


**I. సాధించాల్సిన సామర్థ్యాలు - అభ్యసన ఫలితాలు**

1. త్రిమితీయ వస్తువుల యొక్క ముఖాలను గుర్తించగలరు, తెలుపగలరు.
2. త్రిమితీయ వస్తువులకు వల రూపాన్ని గుర్తించగలరు. వల రూపంలోని ముఖాలను గుర్తించగలరు.

**II. భావనల అవగాహన / కృత్యము / మాదిరి సమస్య**

- సబ్బు పెట్టెకు ఎన్ని మూలలు ఉన్నాయి.?
- సబ్బు పెట్టె ఎన్ని అంచులు కలిగి ఉంది?
- సబ్బు పెట్టె ఆకారంలో గల వస్తువులకు ఎన్ని ముఖాల ఉంటాయి? పై వాటి గురించి తెలుసుకుందాం.

**1. ఒక సబ్బు పెట్టెను కాగితంపై ఉంచి దాని ముఖాల అంచు వెంబడి పెన్సిల్‌తో గీయండి. ఏర్పడే ఆకారాలను గమనిద్దాం.**




ఒక వైపు నుండి గీసినప్పుడు     రెండవైపు నుండి గీసినప్పుడు


ఇలాగే మిగతా వైపుల నుండి మీరు ప్రయత్నించండి.
పై విధంగా పెన్సిల్‌తో అంచుల వెంబడి అన్ని వైపుల గీసినప్పుడు గమనించినట్లయితే మనకు 6 ముఖలు అగుపిస్తాయి. ఈ ఆకారాలన్నీ ఒకే విధంగా ఉన్నాయా?

లేదు ఈ ఆకారాలు వేర్వేరుగా ఉన్నాయి.

**2. సబ్బు పెట్టెను అంచుల వెంబడి తెరిచినట్లయితే కింది రూపాన్ని కలిగి ఉంటుంది.**




సబ్బు పెట్టె




దీన్నే సబ్బె పెట్టె యొక్క 'వల రూపం' అంటారు.

పై వల రూపంలో ఎన్ని ముఖాలు ఏర్పడ్డాయి. అన్ని ముఖాలు ఒకే విధంగా ఉన్నాయా?

**సూచన :** పాఠ్యపుస్తకంలోని 5,6 పేజీలలో గల కృత్యాల ద్వారా త్రిమితీయ వస్తువుల వల రూపాలను అవగాహన చేసుకోండి.